

2లో

## ఆటో ఢీకొని వ్యక్తి మృతి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 03 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 243

### చిన్నారికట్ల లో రెండోరోజు కొనసాగిన

## గడప గడప కు



2లో

అగ్ని న్యూస్, కొనకనమిట్ల: లోని చిన్నారి కట్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం రెండో రోజు కొనసాగింది. గ్రామస్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస్ రెడ్డికి పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల బుక్లెట్లను అందజేశారు.

---

## భవిష్యత్తుకు గ్యారెంటీ ... ఇది బాబు ష్యూరిటీ

### - మాజీ ఎమ్మెల్యే కందుల



2లో

# అంతా మా ఇష్టం

- పైసలు ఇస్తే చాలు ఎలాంటి పనైనా ఓకే
- మన విఆర్ఓ లు మహా ముదుర్లు గురూ !




(అగ్ని న్యూస్, మార్కాపురం) : మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో రెవెన్యూ అధికారుల లీలలు అన్నీ ఇన్నీ కావు. గతంలో ఏకంగా 13 మంది వీఆర్వోలు,ఒక ఎఆర్ఐ తప్పుడు పనులు చేస్తూ ఉన్నతాధికారులకు అడ్డంగా దొరికి సస్పెండ్ అయ్యారు. ఈ సంఘటన అప్పట్లో జిల్లాలోనే కాదు, రాష్ట్రంలో కూడా హాట్ టాపిక్ గా మారింది. దీంతో ఇక ప్రకాశం జిల్లాలో రెవెన్యూ శాఖ ప్రక్షాళన జరిగిపోయింది, వీఆర్వోలు చక్కగా పనిచేస్తారని అందరూ భ్రమించారు.అయితే ఈప్రాంత వీఆర్వోలు బాగా డెక్కముక్కీలు తిన్న బాపతు. అందుకే సస్పెండ్ అయినా, అరెస్టులైనా, ఏకంగా తహశీల్దార్ జైలుకుపోయినా ఏ మాత్రం లెక్క చేయడం లేదు. రాజకీయ నాయకుల అండదండలతో చెల రేగిపోతున్న వీఆర్వోల పనితీరుపై అగ్ని ప్రత్యేక కథనం.. మార్కాపురం మండలంలో ఒక విఆర్ఓ ఎంతగా బరి తెగించాడంటే తనకు అధికారం ఉంది కదా, అని విచారణలు చేపట్టకుండానే ఇష్టం వచ్చినట్లు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో దిట్టగా మారాడు. లక్షల్లో చేతులు మారితే చాలు

2లో

## ఆటో ఢీకొని వ్యక్తి మృతి

అగ్ని న్యూస్,పెద్దారవీడు: పెద్దారవీడు మండలం తోక పల్లి సమీపంలో గురువారం ఉదయం రోడ్డుప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో మార్కాపురం మండలం శివరాంపురం గ్రామానికి చెందిన నవీన్ కుమార్ (35) అక్కడికక్కడే మరణించారు. పెద్దారవీడు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..గురువారం తెల్లవారు జామున ట్రావెల్ బస్సు ఆపడంతో, కాలకృత్యాల కోసం ఆ యువకుడు రోడ్డు దాటుతున్న సమయంలో పేపర్ ఆటో ఢీ కొట్టినట్లు, దీనితో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది అని తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాజకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## చిన్నారికట్ల లో రెండోరోజు కొనసాగిన గడప గడప కు

మహిళలతో మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం విద్యా, వైద్యం ప్రధానంగా సంక్షేమ పాలన సాగిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి మనమంతా జగనన్నను సీఎం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ , జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఎక్స్ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం నాయకులు ఏలూరు సంజీవరెడ్డి , వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ ... ఇది బాబు ష్యూరిటీ

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని జవహర్ నగర్ కాలనీ లోని తన నివాసం నుండి కందుల నారాయణరెడ్డి గురువారం ఉదయం పదవ వార్డ్ లోని రామ లక్ష్మమ్మ వీధి, జగదీశ్వరి టాకీస్ ఏరియాలో విస్తృతంగా పర్యటిస్తూ ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ భవిష్యత్తు కు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం మనదే అని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ప్రజల నుండి ఊహించని రీతిలోస్పందన ఉందని, 2024లో టిడిపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని కందుల అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీలోని వాగ్దానాలు తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15,000,ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి రక్షిత త్రాగునీరు, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000, మొదలైన సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా కుల మత వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే విధంగా అమలు చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, లీడర్ కందుల రామిరెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

# అంతా మా ఇష్టం

ఫ్యామిలీ పర్సన్ సర్టిఫికెట్లు అడ్డగోలుగా ఇవ్వడం ఇతడికి బాగా అలవాటైన పని. ఇద్దరు కొడుకులు ఉంటే ఒక్క కొడుకే ఉన్నట్లుగా ఫ్యామిలీ పర్సన్ సర్టిఫికెట్ ఇచ్చి, లక్షల్లో డబ్బులునొక్కేసిన ఘటన ఇటీవల మార్కాపురం మండలం ఇడుపూరు ఇలాఖాలో చోటుచేసుకుంది. మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన బొగ్గు ఓబులమ్మకు ఇద్దరు కుమారులు. ఇద్దరికీ పెళ్లిళ్లు అయ్యాయి.వారు, వారి కుటుంబాలతో వేరువేరుగా నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఒక కుమారుడు చనిపోగా,వారి కుటుంబం దోర్నాల్లో నివాసం ఉంటుంది. బ్రతికున్న కుమారుడు సదరు వీఆర్ఓ వద్దకు వచ్చి తన తల్లి చనిపోయింది, నేను ఒక్కడినే కొడుకును, నాకు కుటుంబ సభ్యుడి సర్టిఫికెట్ ఇవ్వాలని అడిగాడు. అంతే ఆ వీఆర్ఓ ఆ కుటుంబంలో ఎంత మంది సభ్యులు ఉన్నారు. ఎవరెవరు ఎక్కడున్నారు. ఇలాంటి విచారణ ఏమి చేయకుండానే 24 గంటల వ్యవధిలో ఒకడే కుమారుడు ఉన్నట్లుగా సర్టిఫికెట్ చేయడం గమనించాల్సిన విషయం. సర్టిఫికెట్ పొందిన సదరు వ్యక్తి , తన తల్లి పేరుతో ఉన్న ఆస్తులన్నీ తన పేరు తోటి చకాచకా వర్పించు కోవడం జరిగిపోయింది. విషయం ఆలస్యంగా తెలుసుకున్న దోర్నాలలో ఉండే రెండవ కుమారుడు భార్య, పిల్లలు.., ఇదేంటి అంటూ స్పందనలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఆ ఫిర్యాదు అలానే ఉండిపోయింది. స్పందన అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామంటూ సంకలు గుద్దు కుంటున్న అధికారులు, ఇలాంటి అడ్డగోలు వ్యవహారాలను ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తూ ఉండడం గమనించాల్సిన విషయం. ఒక యజమాని చనిపోయిన తర్వాత, వారి కుటుంబంలో సభ్యులు ఎంతమంది? ఎవరెవరు ఎక్కడ ఉంటున్నారు? అని సాధారణ సమాచారాన్ని సేకరించకుండానే,లక్షల రూపాయలు లంచంగా తీసుకొని ఇంట్లో కూర్చొని ఏకంగా సర్టిఫికెట్లు ఇస్తున్న ఇలాంటి వీఆర్వోలు ఈ మండలంలో ఎంతమంది ఉన్నారో. ఇక ఇదే మండలానికి సంబంధించిన ఒక వీఆర్ఓ ఏకంగా దేవాలయ భూమిని ఆక్రమించేసి, గ్రామస్తులకు అడ్డం తిరుగుతూ.., తనకు రాజకీయ అండదండలు ఉన్నాయంటూ చెలరేగి పోతుండడం ఆశ్చర్యం కలిగించే విషయం. ఈ వీఆర్ఓ పైన, ఈయన గ్రామంలో చేసిన అవినీతి పైన సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా, ఇప్పటి వరకు క్రమశిక్షణ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. తమరెవిన్యూ ఉద్యోగులు చేస్తున్న అవినీతి, అక్రమాలను అడ్డుకట్ట వేయడానికి జంకుతున్న ఇలాంటి ఉన్నతాధికారులు ఇక సామాన్య ప్రజలకు ఏమి న్యాయం చేస్తారంటూ జనం గగ్గోలు పెడుతున్నారు. మార్కాపురం మండలంలో ఒకరు కాదు, ఇద్దరు కాదు, దాదాపు అరడజను మంది వీఆర్వోలు ప్రజల సొమ్మును జలగల్లా పీక్కుతింటూ, లంచాలు లేనిదే ఫైల్స్ కదిలించకుండా, లంచావతారాలుగా తిష్ట వేశారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,మార్కాపురం మండలం వీఆర్వోల వ్యవహార శైలిపై కన్నేసి,అవినీతి వీఆర్వోలను ఇంటికి పంపించాలని జనం వేడుకుంటున్నారు.



## నల్లమల ఘాట్ లో బోల్తా పడ్డ లారీ

అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు మండలం దిగువ మెట్ట నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఓలారి బోల్తా పడ్డ సంఘటన గురువారం చోటుచేసుకుంది. లారీ బోల్తా పడ్డ క్రమంలో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.సమాచారాన్ని అందుకున్న గిద్దలూరు ఎస్సై మహేష్, పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న లారీని తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. బోల్తా పడ్డ లారీ డ్రైవర్,క్లీనర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి.

## రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన కిట్స్ విద్యార్థి



అగ్ని న్యూస్,మార్కాపురం:స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం సివిల్ విభాగపు విద్యార్థి సిహెచ్ వెంకటేష్ రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రతిభ చూపించారు. చిత్తూర్ లో గతనెల 22 నుండి 24వ తేదీ వరకు జరిగిన 8వ ఏపీ స్టేట్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో ఆడి మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసినటువంటి అభినందన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య, వెంకటేష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పివి అనిల్ కుమార్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు,కే కిషోర్ బాబు,ప్రసన్న మురళి ,ఎన్ రంగస్వామి, ఎం అంజనీ కుమార్,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కరణం వెంకటేష్ ను పరామర్శించిన
## జిల్లా వైసిపి అధ్యక్షుడు జంకె



అగ్ని న్యూస్, మార్కాపురం: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న చీరాల నియోజకవర్గ వైసిపి ఇంచార్జీ కరణం వెంకటేష్ ను, గురువారం ప్రకాశంజిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మర్యాదా పూర్వకంగా కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డి, వెంకటేశ్ కు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.జంకె వెంట ఎస్ ఆర్సీ లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి, వైసిపి నాయకులు గొట్టం వెంకట రెడ్డి తదితరులు వున్నారు.

## రోగులకు పండ్లు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,తర్లుపాడు: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ పై విడుదలైన నేపథ్యంలో తర్లుపాడు ప్రభుత్వ వైద్యశాలలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి గురువారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, వాణిజ్య విభాగం కార్యదర్శి పుచ్చనూతల గోపినాథ్ చౌదరి, తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, తర్లుపాడు యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్,ఉపాధ్యక్షులు షైక్ ఖైరు బాషా, తర్లుపాడు గ్రామ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, కార్యదర్శి ఈర్ల కాశయ్య,తర్లుపాడు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుర్రపుశాల నరసింహ,టిడిపి తర్లుపాడు మండల నాయకులు కాళంగి శ్రీనివాసులు,మాజీ ఎంపీపీ ఏసుదాసు,వెన్నా వెంకటరెడ్డి,కుందురు కాసిరెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి, కోటపాటి వెంకటేశ్వర రెడ్డి, చింతగుంట్ల చిన్ని, పెద్దిరాజు, పెసల వెంకటేశ్వర్లు, అంగిరేకుల బాల కోటయ్య,వై వెంకటరెడ్డి, కె కాశిరెడ్డి, ఈర్ల శ్రీనివాసులు వనపర్తి నాగేంద్ర తర్లుపాడు గ్రామ కార్యకర్తలు పొదిలి వెంకటేశ్వర్లు,భీమనబోయిన మూగయ్య,ఐ టీడీపీ శ్యామ్, గణేష్, సాయి,మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ మోహన్ రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం: తర్లుపాడు మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి భర్త, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు రామ సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. యువ నాయకులు కుందురు కృష్ణ మోహన్ రెడ్డి , సూరెడ్డి తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల ముఖ్య నాయకులు మురారి వెంకటేశ్వర్లు,దేవిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, మస్తాన్,సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# సహకార సంఘాల కు పూర్వ వైభవం - మంత్రి సురేష్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో కో ఆపరేటివ్ సహకార సంఘాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్ అన్నారు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఇందుకు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గురువారం స్థానికకొలుకుల రోడ్డులో ఏర్పాటు చేసిన సహకార పెట్రోల్ బంకును ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, జిల్లా సహ కార కేంద్ర బ్యాంకు చైర్మన్ వై.ఎం. ప్రసాదరెడ్డి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సహకార సంఘాలకు ఆదాయం వచ్చేవిధంగా ఇప్కాట్ సహకరిస్తుంది అని అన్నారు. బ్యాంకులలోనే కాకుండా కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా గోల్డ్ లోన్ పొందవచ్చని,షాపింగ్ కాప్లెక్స్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాల ద్వారా ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ద్వారా గ్రూపులకు రుణాలు ఇవ్వవచ్చని ఆయన అన్నారు. ఆప్కాబ్ సొసైటీలకు పునర్జన్మ ఇవ్వాలని, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న సొసైటీలకు ఎక్కువ మొత్తంలో రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీరాణిని కోరారు. నియోజకవర్గ కేంద్రమైన యర్రగొంపాలెంలో సహకార సంఘం ఐపీఎల్ పెట్రోలు బంకును ఏర్పాటు చేయడం హర్షనీయమని ఆయన అన్నారు. పెద్దారవీడు మండలంలోని చట్లమిట్ట సొసైటీ నష్టాల్లో ఉందని, దానికి సహకారం అందించాలని అన్నారు.అనంతరం ద్విచక్రవాహనానికి పెట్రోల్ కొట్టి బంకు కార్యకలాపాలను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పోలిశెట్టి రాజశేఖర్, పీఏసీఎస్ చైర్ పర్సన్ మేడగం వెంకటరెడ్డి, సీఈవో ప్రకాషరావు,ఏజీఎం డి.బాలకుమారి, ఏపీడీఎం నరసింహారావు, ఆప్కాబ్ డీఎం రాంబాబునాయక్, స్థానిక సొసైటీ బ్యాంకు మేనేజరు కోటేశ్వరరావు, సీఈవో సయ్యద్ అహ్మద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడుఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు కె. ఓబులరెడ్డి, బి.వి.సుబ్బారెడ్డి, ఎస్. పోలిరెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షావీరాష, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జలీల్లా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి. రాములు నాయక్, సర్పంచ్ ఆర్. అరుణాబాయి పాల్గొన్నారు.

# ఆల్ సోల్స్ డే లో వ్యవస్థాపకులకు ఘన నివాళి అర్పించిన మంత్రి



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఆల్ సోల్స్ డే సందర్భంగా మంత్రి డాక్టర్ అదిమూలపు సురేష్ పాల్గొని కళాశాల వ్యవస్థాపకులకు ఘనంగా నివాళి అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జార్జి విద్యా సంస్థల వ్యవస్థాపకులైన డాక్టర్ ఆదిమూలపు శామ్యూల్ జార్జికి, చెరుకూరి థెరీసమ్మకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.శామ్యూల్ జార్జి తండ్రి ఫాదర్ రెవరెండ్ జార్జిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జార్జి గ్రీన్స్ నందు ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ సి యం ఫాదర్ జాన్. ఆరెమ్ , సిస్టర్స్ ,ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష పేదలకు వరం

## - వైస్ చైర్మన్ ఇస్మాయిల్



అగ్ని న్యూస్, మార్కాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు వరం అని మార్కాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ అన్నారు.గురువారం 19 వ సచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పేదప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ 2 అంజమ్మ శ్రీనివాస్, వార్డు ఇంచార్జీ వెంకటరెడ్డి,కౌన్సిలర్ నగేష్, కమీషనర్ గిరి కుమార్, డీఈ సుభాని, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్,వైద్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీలో విద్యార్థిని ప్రతిభ




అగ్నిన్యూస్,త్రిపురాంతకం: పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవాలను పురస్కరించుకొని పోలీసు శాఖ వారు పాఠశాల స్థాయి విద్యార్థినీ, విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో త్రిపురాంతకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని ఎం శ్రావణి వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయికి ఎంపికై జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ చేతులమీదుగా బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భముగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రావణిని అభినందించారు.

## శభాష్ వాలంటీర్ - గ్రామస్తుల ప్రశంశలు



అగ్ని న్యూస్, కంభం: వాలంటీర్లు కొందరు తమ పని తీరు తో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. బేస్తవారపేట 1 వాలంటీర్ బెల్లం హిమబిందు మంచితనం ఇప్పుడు జనాలకు నచ్చింది. నంద్యాల కు వెళ్లి, ఫించన్ ఇవ్వడం హాట్ టాపిక్ గా మారింది.ఇటీవల కాలంలో బేస్తవారిపేట కు చెందిన మొగల్ ఖాదర్ వలీ అనే వ్యక్తి నంద్యాలలోని ఉదయానంద హాస్పటల్లో గుండె ఆపరేషన్ చేయించుకొని చికిత్స పొందుతున్నారు. ఈ తరుణంలో బేస్తవారిపేట-1 వాలంటీర్ బెల్లం హిమబిందు తన సొంత ఖర్చులతో అక్కడికి వెళ్లి పెన్షన్ ఇవ్వడం జరిగింది. దీంతో ఫించన్ దారుడు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామస్తులు శభాష్ హిమబిందు అంటూ వాలంటీర్ ను ప్రశంశిస్తున్నారు.

## మాజీ సైనికుల సేవాకేంద్రంలో ఉచిత లైఫ్ సర్టిఫికెట్ సేవలు



అగ్నిన్యూస్,గిద్దలూరు: పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం సమీపంలోని మాజీ సైనికుల సేవాకేంద్రం ఆధ్వర్యంలో మాజీ సైనికులకు ఉచిత లైఫ్ సర్టిఫికెట్ చేయుచున్నారు. మాజీ సైనికులకు నవంబర్ 1 నుండి 30 వరకు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఉచిత లైఫ్ సర్టిఫికెట్ చేయబడుననీ మాజీ సైనికులు సంప్రదించు సమయంలో స్పర్శ్ కన్వర్ట్ అయిన వాళ్ళు స్పర్శ ఐడి,పాస్వర్డ్ తో బ్యాంకు నుంచి స్పర్శ్ మైగ్రేషన్ కాని వాళ్లు వారి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నెంబర్ పిపిఓ నెంబర్ మొబైల్ నెంబర్ తీసుకొని సంప్రదించవలసిందిగా కోరుచున్నారు. మరిన్ని వివరాలకు 9461445982 సంప్రదించాలని కోరారు.

## ప్రజల్లోకి విస్తృతంగా వెళ్ళాలి - కందుల



అగ్ని న్యూస్, మార్కాపురం:వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణం లోని కందుల రామిరెడ్డి నివాసం లో 33 వ వార్డ్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశం లో ఓటర్ వెరిఫికేషన్, బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ " కార్యక్రమాల గురించి చర్చించారు. సమావేశం లో నాయకులు కందుల రామిరెడ్డి, వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్,సీనియర్ నాయకులు లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



## వచ్చేది జగన్ ప్రభుత్వమే

### - మద్దిశెట్టి మా నాయకుడు

అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో జగనన్న నేతృత్వంలో మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని,పార్టీ యువజన విభాగం జిల్లాఅధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.గురువారం ఆయన అగ్ని ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళుగా జగనన్న పాలన జన రంజకంగా ఉందన్నారు. ప్రకాశం జిల్లాలో 8 స్థానాలు వస్తాయని, జిల్లాలో వైసిపి ప్రభంజనం ఉందని జోష్యం చెప్పారుదర్శి నియోజకవర్గం గురించి మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కి జనాల్లో మంచి ఫాలోయింగ్ ఉందని, మరోసారి ఎమ్మెల్యేగా గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు. మేము ఆయన వెంటే ఉన్నామంటూ స్పష్టం చేశారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి నిజాయితీగల నాయకుడని, కావాలనే కొందరు ఆయనపై తప్పుడు ఆరోపణచేస్తున్నారంటూ మండిపడ్డారు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రకాశం జిల్లాలకు ప్రత్యేక స్థానం ఉందని, బాలినేని మరోసారి రాష్ట్రంలో చక్రం తిప్పుతారంటూ ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా అధ్యక్షులు జంకెవెంకటరెడ్డి సౌమ్యుడని అందర్నీ కలుపుకొని పోయి, వచ్చే ఎన్నికల్లో పార్టీని విజయ పదానికి తీసుకొస్తారంటూ పేర్కొన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో అన్నా రాంబాబుకు మంచి పేరు ఉందని,అవినీతిమరకంటని నేతగా గుర్తింపు ఉందని, పార్టీ అధిష్టానం తిరిగి అతనికి సీటు ఇస్తుందని, ఆయన గెలుస్తాడంటూ స్పష్టం చేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కరువు మండలాలపై ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ

**- కె.వి.వి.ప్రసాద్**

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: కరువు మండలాల ప్రకటనపై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ అన్నారు. మండలంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యము నిలవదన్న చందముగా మన రాష్ట్రంలో వ్యవసాయ పరిస్థితి ఉందన్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ప్రభుత్వం కేవలం కొన్ని కరువు మండలాలను ప్రకటించిందన్నారు. అందులో యన్.టి.ఆర్.జిల్లా 2, కర్నూలు 24, నంద్యాల 6, అనంతపురం 28. శ్రీ సత్యసాయి 21, అన్నమయ్య 18, చిత్తూరు 4 మండలాలను మాత్రమే కరువుగా ప్రకటించిందనీ అన్నారు.రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో కరువు తీవ్రత అధికంగా ఉన్న మిగిలిన జిల్లాలను కరువుగా ప్రకటించకపోవడం దురదృష్టకరం అన్నారు. కృష్ణాడెల్టాతో సహా వివిధ ప్రాజెక్టుల క్రింద సాగైన వరి పంటకు నీరు అందక నెర్రలతో పంట భూములు దర్శనమిస్తున్నా, చేసిన పంటలు ఎండిపోతున్నా దిగుబడులు ఘననీయంగా తగ్గుతాయనిరైతుల ఆవేదన ప్రభుత్వానిక పట్టకపోవడం ఆశ్చర్యం వేస్తుందని ప్రసాద్ అన్నారు. ఈ స్థితిలో ప్రస్తుతం కరువు మండలాల ప్రకటనపై ప్రభుత్వం పునః సమీక్షచేసి కరువు మండలాలను ప్రకటించాలని ప్రకటించిన కరువు మండలాలతోపాటు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో కరువు నివారణ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అన్నారు. ఖరీఫ్ ,రబీలో ఇప్పటి వరకు పంట వెయ్యలేక పోయిన రైతులను కూడా అదుకోవాలన్నారు. తక్షణం కరువు మండలాలపై పునః సమీక్షచేసి తిరిగి ప్రకటించాలని వాతావరణ పంటల భీమా అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి వలసల నివారణకు చర్యలు చేపట్టాలి అని అన్నారు. ఖరీఫ్ కాలంలో రైతులు, కౌలు రైతులు తీసుకున్న అన్ని రకాల అప్పులను రద్దు చేసి రబీ పంట కాలానికి తిరిగి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని రబీలో పంటలు వేసే రైతాంగానికి 90 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాలి. పశుగ్రాసం, దావా ఉచితంగా అందించాలి. కరువు పెన్షన్లు ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ పి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు డి శ్రీనివాస్, రైతు సంఘం నియోజక వర్గ అధ్యక్షుడు సాంబశివ రావు, మండల కార్యదర్శి బాణాల రామయ్య, మండల కో ఆప్షన్ నెంబర్ నయీం బెగ్, ఎన్ ఎస్ పి కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.








Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




# బాబు ష్యూరిటీ తో మన భవిష్యత్తు గ్యారెంటీ - కందుల

అగ్ని న్యూస్, తర్లుపాడు:మాజీ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో  తర్లుపాడులోని యస్ సి కాలనిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీకార్యక్రమం గురువారం నిర్వహించారు.  యస్ సి కాలనీకి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ని తొలుతగా కాలనీ టిడిపి నాయకులువనపర్తి నాగేంద్ర, చింతగుంట చిన్ని శాలువాతో సత్కరించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా  మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి  ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లు పంపిణీ చేసి, రాబోయే తెలుగు దేశం ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి జరగబోయే లబ్ధి గురించి సవివరంగా వివరించారు.ముందుగా తర్లుపాడు గ్రామ కార్యకర్తల సమావేశం నిర్వహించి, ఓటర్ వెరిఫికేషన్ గురించి వివరిస్తూ కొత్త ఓట్ల చేర్పులు, దొంగ ఓట్ల తీసివేత గురించి కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, వాణిజ్య విభాగం కార్యదర్శి పుచ్చనూతల గోపినాధ్ చౌదరి, తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, తర్లుపాడు యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్, ఉపాధ్యక్షులు షైక్ ఖైరు బాషా,తర్లుపాడు గ్రామ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, కార్యదర్శి ఈర్ల కాశయ్య,తర్లుపాడు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుర్రపుశాల నరసింహ,టిడిపి తర్లుపాడు మండల నాయకులు కాళంగి శ్రీనివాసులు,     మాజీ ఎంపీపీ ఏసుదాసు,వెన్నా వెంకటరెడ్డి,







కుందురు కాసిరెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి,కోటపాటి వెంకటేశ్వర రెడ్డి,చింతగుంట్ల చిన్ని, పెద్దిరాజు, పెసల వెంకటేశ్వర్లు, అంగిరేకుల బాలకోటయ్య,వై వెంకటరెడ్డి,కె కాసిరెడ్డి,ఈర్ల శ్రీనివాసులు వనపర్తి నాగేంద్ర తర్లుపాడు  గ్రామ  కార్యకర్తలు పొదిలి వెంకటేశ్వర్లు,భీమనబోయిన మూగయ్య,ఐ టీడీపీ శ్యామ్, గణేష్, సాయి,మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)